సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 04, మార్చి 2024 పేజీలు - 8


# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



తిరుమలగిరి మండలం రూరల్ న్యూస్ః తిరుమలగిరి మండలం పరిధిలో వెలిశాల గ్రామంకు చెందిన కుంభం శంకర్ ఇటీవల మృతి చెందగా చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుమ్బాన్ని పరమార్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు వీరితో పాటుగా స్థానిక నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను

# 90 రోజుల్లోనే అమలు చేస్తున్నాం

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి 500 రూపాయలకు ఎల్పిజి సిలిండర్ పథకాలను అమలు చేస్తున్నాం

### నల్గొండ జిల్లాలో గృహజ్యోతి లబ్దిదారులు లక్ష 82 వేలు

### మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నాం

### – రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నమని, గృహజ్యోతి పథకం కింద 200 రూపాయలలోపు బిల్లులు వచ్చిన అర్హులైన పేదవారికి విద్యుత్ బిల్లుల మాఫీ, 500 రూపాయలకు ఎల్‌పిజి సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క హైదర్‌ఖాన్ గుడా, రహమత్ నగర్, తదితర ప్రాంతాలలో పర్యటించి గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖజ మాట్లాడారు. అనంతరం గృహజ్యోతి పథకం కింద నల్గొండ జిల్లాలో లక్ష 82 వేల మంది లబ్ది పొందుతున్నారని తెలిపారు. 10 రోజుల తరువాత ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేపడతామని తెలిపారు. అనంతరం నల్గొండలోని ఆర్య సమాజ్ ఆవరణలో నల్గొండ జిల్లా ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని ఘనంగ సన్మానించారు.

# 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలి





### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చ్కులు వేయించాలని రాష్ట్ర, రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యంచెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంట ర్లో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రంలో 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం వస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. 5 సంవత్సరాల లోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అంతకు ముందు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, డిప్యూటి డిఎంహెచ్‌ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ నిత్యానంద, ఎంసిహెచ్‌పిఓ డాక్టర్ అరుంధతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'మా భాధ్యత–మా మాట'

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

భువనగిరి మేజర్‌న్యూస్ః'మా భాధ్యతగా మా మాటగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలను 100 రోజులలోనపూర్తి చేస్తున్నామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమారెడ్డి తెల్పారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్ర మములో పాల్గోని మాటలాడుతు "ఆరు గ్యారంటి"పథకాలలో భాగంగా ఉచిత కరెంట్ పథకంను ప్రజలకు అందజేసారు. ఈ సందర్భంగా మాటలా డుతు కాంగ్రేస్ పార్టీ మాట ఇస్తే నిలుపుకుంటుందని,అనాడు ప్రభుత్వంలో లేనప్పుడు ప్రజలతోనే ఉంటు, ప్రజా సమస్యలపైన పోరాటాలను



నిర్వహించినామని,అధికారంలోకి వస్తే పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఇంటి జాగతో పాటు ఐదు లక్షలు ఇస్తామని చెప్పినామని, మిగతా 2లో

# మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రధాన లక్ష్యం

### - డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి - రాబోయే ఐదేళ్లలో మునుగోడును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్ వన్ నియోజకవర్గంగా మార్చడమే రాజన్న లక్ష్యం

### - నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి 24 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడ మే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రధాన లక్ష్యం అని డిసిసిబి డైరెక్టర్, మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కల్వ కుంట్ల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలోని మును గోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన అయిన రెండు నెలల కాలంలోనే నియోజకవర్గ కేంద్ర మైన మునుగోడులో ప్రధాన రహదారులను నాలుగు లైన్ల రహదారులుగా అభివృద్ధి చేయడంతో పాటు రోడ్లకు ఇరువైపుల మురికి కాలువలు, ఫుట్ పాత్ నిర్మాణంతో పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు అవసరమైన రూ 24 కోట్ల నిధులను మంజూరు చేయించారని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణంకు నాలుగు కోట్ల పైగా నిధులు మంజూరు చేయించగా ఆ పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. వీటితోపాటు ఇప్పటివరకు ఎలాంటి సాగునీటి వనరులేని మునుగోడు నియోజకవర్గంలో చర్లగూడెం, కిస్టరాంపల్లి రిజర్వాయర్ల పనులు పూర్తి చేయించడంతోపాటు వివిధ సాగునీటి వనరుల అభివృద్ధి కోసం అవసరమైన నిధుల కొరకు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారన్నారు. రాబోయే ఐదేళ్ల కాలంలో మునుగోడును మిగతా 2లో



# నూతన వధూవరులను ఆశీర్వదించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి



మోత్కూర్ మేజర్ న్యూస్ః మున్సిపాలిటీ కేంద్రంలోని ఎల్ఎన్ గార్డెన్స్‌లో జినుకల రాధిక మహేష్ వివాహానికి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పర్రెపాటి యుగేందర్, ఎంపిటిసిలు ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరే ప్రశాంత్ గౌడ్, జిల్లా యూత్ వింగ్ బీసు శ్రీకాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కారుపోతుల వెంకట్, మందుల సురేష్, పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కూరేళ్ల శ్రీరామ్, మొగుళ్ల వెంకట్‌రెడ్డి, పట్టూరి అంజయ్య, సురేష్ చారి, చామల టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ అధికారుల ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

## పెండింగ్ క్లైయిమ్స్ వెంటనే విడుదల చేయాలి

## దండంపల్లి సత్తయ్య



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నూతన ప్రభుత్వం కార్మిక శాఖను సమీక్షించి లేబర్ అధికారుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్లో తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సత్తయ్య మాట్లాడుతూ శాఖలో నూతన నియామకాలు లేక కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో విచారణ చేసి క్లైయిమ్స్ విడుదల కాక వందలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కార్డులు రెన్యువల్, కుటుంబ సభ్యుల చేర్పింపు, ప్రసూతి, వివాహ కానుకలు కార్మికులకు అందజేయడంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం నివారించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న భవన నిర్మాణ ముడి సరుకుల ధరల వలన పనులు కోల్పోతున్న రోజువారి అడ్డా కూలీలను సంక్షేమ బోర్డు ద్వారా నమోదు చేసుకొని సగం కూలి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ అధ్యక్షుడు సలివోలు సైదాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బై రోజు ఆంజనేయులు, కోశాధికారి కావునపల్లి సురేష్, సహాయ కార్యదర్శి గడగోజు సైదాచారి, ప్రచార కార్యదర్శి గడగోజు శ్రీనివాసచారి, సభ్యులు విశ్వనాధుల ఈశ్వర చారి, రత్నాచారి, మదనాచారి, భాస్కరాచారి, పోలోజు రవి, విశ్వనాధుల శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# ‘మా భాధ్యత–మా మాట’

(మొదటిపేజీ తరువాయి)

అ కార్యక్రమము కూడ త్వరలోనే అమలు చేస్తామని,అందరికి అందేలా తన వంతు కృషి ఉంటుందని తెల్పారు.అధికారంలోకి రాగానే మొదటిరోజే ఆరోగ్యశ్రీ 5లక్షలు ఉంటే దానిని 10లక్షలు చేసామని,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగినది అని,మరల ఉచిత కరెంట్,500లకే గ్యాస్ బండ అందజేస్తున్న పార్టీ కాంగ్రేస్ పార్టీ అని అన్నారు.భువనగిరిలో నేటికి 14వేల రేషన్ కార్డులు కలవని,మిగిలిన వారికి కూడ అందుబాటులోకి వస్తాయని తెల్పారు.కాంగ్రేస్ పార్టీ పని చేసే పార్టి అని తెల్పారు.ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు,“పోలిశెట్టి ఫౌండేషన్”అధినేత,మాజీ మున్సిపాల్ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్,సీనియర్ నాయకులు భాషబోయిన రాజేష్,పిట్టల బాలరాజు,బెండ శ్రీకాంత్,తదితరులు పాల్గోన్నారు.

# త్రాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలి

## – సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా నీటిలేమితో ఏర్పడిన త్రాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని దుపహాడ్, లింగాల, జల్మాలకుంట గ్రామాల లోని పంటలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ మార్చి నెల ప్రారంభంలోనే ఎండలు తీవ్రంగా ఉన్నాయని చాలా గ్రామాల్లో మంచి నీటి సమస్యతో బాధపడుతున్నారని, సాగుకు నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాల్లో త్రాగు నీరు లేక పరిస్థితి ఇంకా అధ్వానంగా తయారైందని అన్నారు. చేతికి వచ్చిన పంట కళ్ళ ముందే ఎండిపోయి పశువులకు ఆహారంగా మారుతుంటే రైతు దిగులు పడుతున్నారని, జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి జోక్యం చేసుకుని ఎడమ కాలువ కు నీటి విడుదల చేయాలనీ డిమాండ్ అన్నారు. ఖమ్మం జిల్లా మంత్రులు సాగర్ ఎడమ కాలువ ద్వారా నేరుగా పాలేరుకు తీసుక వచ్చి చెరువులు, కుంటలు నింపుకొని సాగు, త్రాగునీరు సమస్య లేకుండా చేసుకున్నారని ఉమ్మడి జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోక్యం చేసుకుంటే మాత్రమే పరిస్థితి మారుతుందని అన్నారు. ఎండిపోయిన పొలాలను సర్వే చేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గుంజ వెంకటేశ్వర్లు, రైతులు గుగ్గిళ్ళ అంజయ్య, చింతమల్ల జోజి, ధరావత్ సౌర, బిట్టు పుల్లయ్య, ధరావత్ బిక్లా, నాగచారి, సోమయ్య, చంద్రయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రవీందర్‌ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల ఎస్ఐ పెరిక రవీందర్‌ని మండలంలోని నారాయణగూడెం, అనంతారం కాంగ్రెస్ గ్రామశాఖల అద్యక్షులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జెల సైదిరెడ్డిలు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందచేసి శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రధాన లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కానీ విని ఎరగని రీతిలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్ వన్ నియోజక వర్గంగా మార్చడమే తన ప్రధాన ధ్యేయంగ ముందుకు పోతున్నారని అందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి 24 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు పిఎసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య, కొంపెల్లి మాజీ సర్పంచ్ జాలా వెంకటేశ్వర్లు, కల్వకుంట్ల గ్రామం మాజీ ఉపసర్పంచ్ కుంభం యాదగిరి రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త వేదిరే విజయేందర్ రెడ్డి, మక్కెన అప్పారావు, అబ్బనబోయిన యాదయ్య, రావుల గోపాల్, అందోజు అనిల్ చారి, అందోజు వెంకటచారి, నాంపల్లి రాజు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## ఎడ్ల మహేందర్ రెడ్డి, వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్





రామన్నపేట, మేజర్‌న్యూస్ : క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయాని, శారీరక దృఢత్వానికి దోహదపడుతున్నాయాని, మండలంలోని వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు.అదివారం గ్రామంలో మిర్యాల నాగార్జున ఇంటి వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ బ్యాడ్మింటన్ కోర్టును, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన. ఈ బ్యాడ్మింటన్ కోర్టును, గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని యువత క్రీడలపై ఆసక్తి చూపి దురలవాట్లకు దూరంగా ఉండాలని, ఆయన అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులందరూ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డిని, ఎడ్ల నరేందర్ రెడ్డి ని,మిర్యాల నాగార్జునను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈడెం శ్రీనివాస్, అవనిగంటి నాగేష్, పాశం సతీష్ రెడ్డి,ఎడ్ల రామచంద్రారెడ్డి, తాటిపాముల కిరణ్, పిట్ట మహేందర్ రెడ్డి, పిట్ట రాజిరెడ్డి, వరికుప్పలకిషోర్ వర్మ, రాజేంద్ర వర్మ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్ర ర్యాలీ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : డిఎస్సీ – 2024 వ్యాయమ ఉపాధ్యాయుల పోస్టులను పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు సంఘం ఉపాధ్యాయుల అధ్యక్షులు ఎం.సైదులు గౌడ్ పిలుపుమేరకు మహా పాదయాత్ర ర్యాలీ సందర్భంగా ఆదివారం రోజు యాదగిరిగుట్టలో ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్, స్థానిక ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉండే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు బీబీనగరం లక్ష్మణ్ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, మల్లేష్, ఆంజనేయులు, సుధాకర్ మొదలైన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆలయంలో విశేష పూజలు

## దర్శన వరుసలో భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది.అలాగే మేడారం జాతర వెళ్లి తిరిగి ప్రయాణంలో స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులతో సందడిగా మారింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటం తో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. సుప్రభా తంతో మొదలైన కైంకర్యాలు రాత్రి శయనోత్సవంతో ముగిశాయి. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 39,55,896.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్‌లో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, కుక్కుసాయి నితిన్ సోదరి వివాహానికి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, వేమవరం సుధీర్ బాబు, నాయకులు సాల్వేరు అశోక్, జడ సంతోష్, బొడ్డు అల్లయ్య, లవణం రాధిక రాము, బాలగోని శివ, రామిని లక్ష్మణ్, ఎండి అస్లాం బేక్, నోముల శంకర్, ఆవుల శ్రీధర్, కడారి మల్లేశ్వర్, జాల అమరేందర్ రెడ్డి, జడల శాంతి, చెరుకు ఉపేందర్, గోదాసు సాయి తేజ్, ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శివలింగం ప్రతిష్టాపన

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని బోగారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కాశీ నుండి గ్రామానికి తీసుకొచ్చినటువంటి శివలింగాన్ని ఆలయంలో ప్రతిష్టాపన చేయడానికి అదేవిధంగా గ్రామ ప్రజల సుభిక్షంగా పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలనే సహృదయంతో గ్రామములో నూతన శివాలయ నిర్మాణానికి, దాతా ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకులు కూనురు సాయి కూమార్ గౌడ్ ప్రజలందరిసహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కునూరు రాజు. వనం శంకరయ్య కడారి లక్ష్మణ్ జేల్లా శ్రీనివాస్, ఆంజనేయస్వామి ఆలయ పూజారి నిత్యానందం ఆలయ వాచ్మెన్ బదుల శంకరయ్య, ఎస్.కె మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన సాయికుమార్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని బోగారం గ్రామంలో ఏప్రిల్ మాసమున ప్రతిష్టాపించి అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లను నిర్మాణ పనులను, ఆదివారం అంబేద్కర్ విగ్రహ దాత కునూరు సాయికుమార్ గౌడ్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేడి కృష్ణ, కోశాధికారి మేడి నరసింహ, మేడి మల్లేష్, చింతల వెంకటేష్, మేడి సాయిబాబా, మాజీ ఎంపీటీసీ మేడి రామలింగం, మేడి నరసింహ, మేడి నరసింహ, మేడి శంకరయ్య, నిర్మాణ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## చైర్మన్ మంచికంటి ధనంజయ

## సాయి సన్నిధిలో ఉచిత వైద్య కంటి శిబిరాలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి సాయిసన్నిధి గుడి చైర్మన్ మంచికంటి ధనుంజయ గుప్తా తెలిపారు. సాయి సన్నిధిలో హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. వందలాది మంది వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కంటి పరీక్షల అనంతరం ఉచితంగా మందులు, అద్దాలు అందజేశారు. సాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల అమలు కొరకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం లో భాగంగా ఇంతకుముందు దరఖాస్తు చేసుకొని వాటిలో తప్పులు జరిగిన వారు సరిచేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, అర్హతలు కలిగి ఉండి ఇంతకు ముందు దరఖాస్తు చేసుకోని వారు నూత నంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం మరొకసారి కల్పించిందని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అర్హత కలిగిన వారందరూ ప్రభుత్వం ఇచ్చే పథకాలకు దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని అన్నారు.

# ఘనంగా మారిపెద్ది శ్రీను జన్మదిన వేడుకలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను మండలంలోని దోసపహడ్ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారిపెద్ది శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణగౌడ్, మాజీ సర్పంచి దొంగరి సుధాకర్, ఎంపిటిసి సభ్యులు గద్దల నాగరాజ్, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్, గోపగాని మల్లయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు జగన్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గద్దల వెంకన్న, బొల్లె జానయ్య, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా ఓరుగంటి సుభాష్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మండల కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పెండెం శశిధర్, వెలుగు సైదులు, గౌరవ అధ్యక్షులుగా గుండగాని జమున, ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న, గౌరవ సలహాదారుగా పల్లా సత్యనారాయణ, పోతురాజు వెంకన్న, కోశాధికారిగా ఎనగందుల అశోక్, సహాయ కార్యదర్శిగా జలగం అంజి, అక్కెనపల్లి రాములు, కార్యవర్గ సభ్యులు అబ్బగాని వేణు, రెంటాల కర్ణ కుమార్, బండి కిరణ్, ముత్యాల బాలకృష్ణ, చాపల సందీప్, భూమిరెడ్డి నాగార్జున్ రెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది.



# రషీద్‌కు 20,000 ఆర్థిక సహాయం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకండ్ల రిజర్వాయర్‌లో పనిచేస్తున్న హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఉద్యోగి మహమ్మద్ రషీదుకు అనారోగ్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట, మానవత దృక్పథంతో మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు 20000 ఆర్థిక సాయం చేశారు. ఫౌండేషన్ సభ్యులు శిరీష, కళ్యాణ్, మొగిలిషన్, తదితరులు ఉన్నారు. 20,000 ఆర్థిక సాయం చేసినం దుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. గోడకొండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, నయీమ్ బాబా, మదార్, సేట్విన్ బాబా,బాలు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెంకిర్యాల ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్ అన్నారు.ఆదివారం మండలంలోని వెంకిర్యాల గ్రామంలో జీనియా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆ శిబిరాన్ని ఎంపీటీసీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులే మన గ్రామానికి వచ్చి చికిత్స అందిస్తామంటే అంతకంటే మించింది ఏముంటుందని ప్రతీ ఒక్కరు ఉచిత చికిత్స చేపించుకోవాలన్నారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించి మందులు వాడితే వ్యాది నయం అవుతుందని ఆమె తెలిపారు.అదేవిధంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలోజీనియా హాస్పిటల్స్ డాక్టర్స్, వైద్య సిబ్బంది, ప్రజలు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని జమీలాపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి ఎరుకల క్రాంతి గౌడ్ సోదరి వివాహానికి రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి హాజరై నూతన వ ధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,కందాడి దేవేందర్ రెడ్డి,బానోతు నరేందర్ నాయక్,జక్కి నగేష్,దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాగి జగదీష్,పచ్చిమట్ల వంశి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన

# గురుకుల జూనియర్ లెక్చరర్స్‌కి సన్మానం

## సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



దేవరకొండ మేజర్ న్యూస్ ః స్థానిక దేవరకొండ పట్టణంలో ఐబీ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గురుకుల జూనియర్ లెక్చరర్ దేవరకొండ మండలం తాటి కొల్లు గ్రామ పంచాయతీకి చెందిన ఎరుకల హరికృష్ణ, ఎరుకల కృష్ణలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యద ర్శి, గౌడ సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మంచిగా సమాజానికి విద్యార్థి లోకానికి సమాజ స్ఫూర్తితో విద్యాబోధన చేస్తూ విద్యతోపాటు సమాజంలో ఉన్న అంశాలపై అవగాహన కల్పిస్తూ సమాజానికి ఉపయోగపడాలిని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాదికారి పంగునూరు లింగయ్య, కార్యదర్శి అంకం చంద్రమౌళి, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు నాగయ్య ముదిరాజ్, బిసి సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పున్న శ్రీను, అలంపల్లి శ్రీనివాసులు, వరికుప్పల శ్రీను, నల్ల దేవాదానం, పంచాయతీ కార్యదర్శి డివిజన్ కో ఆర్డినేటర్ శైలేందర్, చల్లమల్ల విజయ్, వనం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా వేయించిన బోరు పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామపురం గ్రామంలో వేసవి కాలంలో గ్రామ ప్రజలు తీవ్ర నీటి కొరత ఎదుర్కుంటున్న దృష్ట్యా మండల పరిషత్ నిధుల నుండి ఈ రోజు సైదులు చెట్టు బజార్ నందు నూతనంగా వేస్తున్న బోరు పాయింట్‌ను పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించిన మేళ్లచెరువు ఎంపిపి కొట్టే పద్మ సైదేశ్వరరావు ఈ కార్యక్రమంలో రంగిశె ట్టి సైదయ్య, రంగిశెట్టి వెంకయ్య, యువ నాయకులు కొట్టె మాధవరావు, ఎక్స్ వార్డు మెంబర్ శివంగుల రామ నరసయ్య, పిఎసిఎస్ డైరె క్టర్ షేక్ ఇమామ్, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బ్రెయిన్‌డెడ్‌తో మరణించిన వ్యక్తికి నివాళులర్పించిన ఎంపీపీ



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన చాట్ల జ్ఞాన సుందర్ ఆదివారం ఉదయం బ్రెయిన్ డెడ్ కారణంగా హఠాన్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిపి వారి భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మేళ్లచెరువు ఎంపిపి శ్రీ కొట్టె పద్మ సైదేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగిశెట్టి సైదయ్య, రంగిశెట్టి వెంకయ్య.

# ఘనంగా పాలాభిషేకం



చిలుకూరు, మేజర్‌న్యూస్ ః మండలంలోని రామాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో గృహజ్యోతి పథకం ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సత్యనారాయణ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలలకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, ఖచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ హస్న, మండల యూత్ అధ్యక్షులు భాస్కర్ విజయ్, సర్పంచ్ గంగా లింగయ్య, ఉప సర్పంచ్ వేమూరి శ్రీనివాస్, భవాణి శంకర్, హెల్పర్ గురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు గోపతి సత్యనారాయణ, సిపిఐ నాయకులు కట్టెకోల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 500లకే నేరుగా గ్యాస్ సిలిండర్ అందించాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ ః మహాల క్ష్మి పథకం ద్వారా నేరుగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచ కొండ రాములమ్మ కోరారు. ఆదివారం సుందరయ్య కాలనీలో మహిళలతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకాన్ని తెలంగాణ మహిళలు స్వాగతిస్తున్నారని, కానీ మొత్తం డబ్బులు చెల్లిస్తే 500 పోను, మిగతా డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులు అనే పద్ధతి సరియైనది కాదన్నారు. గత ప్రభుత్వాలు సైతం ఇదే పద్దతి చెఇప్ప గ్యాస్ సిలిండర్ పై సబ్సిడి అంటూ మహిళా లోకాన్ని మోసం చేశాయని తెలిపారు. ప్రభుత్వం గ్యాస్ కంపెనీలతో మాట్లాడి నేరుగా 500లకే గ్యాస్ సిలిండర్ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఖాతాలు సరిగ్గా లేకపోవడం, డబ్బులు పడకపోవడం లాంటి గత అనుభవాల దృష్ట్యా బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులను ఎత్తివేయాలని కోరారు. ఆమె వెంట మహిళలు గుండు లక్ష్మి, తీగల సావిత్ర, అక్షంతల మల్లమ్మ, జట్టంగి సత్తమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్ మేజర్ న్యూస్ ః ఆదివారం రొజున మధ్యాహ్నం చౌటుప్పల్ సావన్ ఫంక్షన్ హాల్‌లో పంతంగిలోని విజా న భారతి విద్యానికేతన్ 2004-2005 సంవత్సరంలో ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనాటి పూర్వ విద్యార్థులు జి. నరేష్, ఎస్ రామకృష్ణ, జే. వినోద్, డి. స్వప్న, తదితర విద్యార్థులు తెలిపారు. ఈ సమావేశానికి ఆనాటి వ్యవస్థాపకులైన చినుకని మల్లేశం, చలమంద ఉపాధ్యాయులు బి. గణేష్, పి. శ్రీను, పి. రామకృష్ణ, రమాదేవి, విజయలక్ష్మి, బిందు, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోను ప్రారంభించిన పలువురు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రారంభించారు. ఐదు సంవత్సరల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆస్పత్రిలో వైద్యులకు సమావేశ గది కావాలని కోరగా ఆస్పత్రి ఆవరణలో భూమి పరిశీలించి నిర్మాణం చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఒక నెల జీతంలో నుండి ఆస్పత్రిలో వాటర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుట్టిన ప్రతీ బిడ్డ నుండి ఐదు ఏళ్ల వరకు ఈ పోలియో చుక్కలు వేయడం వల్ల శరీర,దారుఢ్యం పెరుగుతందని, ఈ పోలియో చుక్కలు పోలియో వ్యాధిని నివారిస్తుందన్నారు. పోలియో మహమ్మరి వల్ల అనేక కుటుంబాలు అంగవైఖ్యలనికి గురికావడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారు అంగన్వాడిల ద్వారా తల్లి,బిడ్డలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న విద్యుత్ సమస్యను కూడా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పిటిసి తోటకూరి అనురాధ, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, భరత్ గౌడ్, ఒకటో వార్డు కౌన్సిలర్ అరుణ హేమెంధర్ గౌడ్, ఆంజనేయులు, డాక్టర్లు, నర్సులు, ఆయాలు పాల్గొన్నారు.

**భువనగిరి :** జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమములో భాగంగా భువనగిరి



పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పల్స్‌పోలియో కార్యక్రమమును ఎమ్మెల్యే ప్రారంబించి మాటలాడుతు భారతదేశం నుండి 2012లోనే పూర్తిగా పోలియోను పారద్రోలినామని తెల్పారు. అయినప్పటికి మరల రాకుండ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమమును నిర్వహిస్తున్నాయని తెల్పారు. ప్రపంచంలోని కోన్ని దేశాలలో ఉన్న సందర్భంగా ,విదేశియులు మన దేశంలోకి వస్తున్న సందర్భంగా,పోలియో రాకుండ ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ కార్యక్రమమును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెల్పారు. అందుకే 0-5 సంవత్సరాలు కల్గిన ప్రతి చిన్నారికి ఈ పల్స్‌పోలియో చుక్కలను వేయించాలని కోరారు. అదేవిదంగా సోమవారం, మంగళవారం కూడ ఇంటింటికి సిబ్బంది తిరిగి పల్స్‌పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని తెల్పారు.

**పెన్‌పహాడ్ :** పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని అన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ జయ, డిపిఓ కిరణ్, పరిశీలించారు. గ్రామాల్లో పోలియో చుక్కలు 5వ తేదీ వరకు వేస్తారని ఆ లోపు అందరూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, అనంతలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలు, 108 సిబ్బంది పాల్గొన్నారు.





**భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమములో భాగంగా మండల పరిదిలోని పెంచకల్‌పహడ్ గ్రామములో పల్స్‌పోలియో కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పాశం శివానంద్, జెడ్‌పిటిసి బీరు మల్లయ్య పాల్గోన్ని పల్స్‌పోలియో చుక్కలను చిన్నారులకు వేసినారు. ఈ సందర్బంగా మాటలాడుతు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయాలని కోరారు. అందుకు ప్రతి తల్లిదంద్రులు తమ భాధ్యతగా తమ చిన్నారులకు చుక్కల మందు వేసుకుని పోలియో నుండి కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో అంగన్‌వాఢీ టీచర్ భాగ్య,సిబ్బంది పాల్గోన్నారు.



**మేళ్లచెరువు :** మేళ్లచెరువు మండల కేంద్రం మెయిన్ రోడ్డులో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఓబిసి చైర్మన్ శెట్టి రామచంద్రరావు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి ముడెం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలు అందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

**నడిగూడేం :** పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నడిగూడేం



ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు,జడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు ,డాక్టర్ లక్ష్మీ ప్రసన్నలు అన్నారు. ఆదివారం మండలం లొపని రత్నవరం,వల్లాపురం త్రిపురవరంలలో పల్స్ పోలియో కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఆదివారం కేంద్రాలకు వచ్చి చుక్కలు వేసుకోని పిల్లల కొరకు మార్చి4,5 తేదీ లొ ఆరోగ్య శాఖ సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఇళ్ళకు వెళ్ళి చుక్కలు వేస్తారని తెలిపారు. ఎటువంటి అనారోగ్యం ఉన్నా పోలియో చుక్కలు వేసుకోవచ్చని తెలిపారు. కాగా నడిగూడేం లో అసంక్రమిత వ్యాధుల జిల్లా అధికారి ఫల్స పోలియో కేంద్రాలను పరిశీలించి సిబ్బంది కి సూచనలు చేసారు. ఏఒక్క చిన్నారిని వదిలి వేయకుండా పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈకార్యక్రమం లో కళావతి, విజయ్ కుమార్, మహేష్, కృష్ణమూర్తి,శైలజా,శ్రీదేవి,విజయ కిరణ్, మహాలక్ష్మీ, రాధాఅంగన్‌వాడీ టీచర్లు స్వర్ణకుమారి,సవిత, సునీత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

**మునగాలలో...** మండలవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతం అయింది. మండల కేంద్రం లో పలు వార్డు ల్లొ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి ఆరోగ్య శాఖ సిబ్బంది చుక్కలు వేసారు. ఎంపీపీ ఎలక బిందు పోలియో చుక్కల కేంద్రాలను ప్రారంభించారు.



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 9,10 వార్డులలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాలు నిండిన పిల్లల వరకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పోలియో రహిత సమాజానికి అందరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ దండ అరుణ్ కుమార్, ఆశా వర్కర్లు శ్యామల, బాలమణి, కాలనీవాసులు దీప, సురేష్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ బంగారిగడ్డ బస్‌స్టాప్ ఆవరణలో ఏర్పాటు చేసిన శాశ్వత పోలియో నిర్మూలన కార్యక్రమమును ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్



వెన్‌రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, డాక్టర్ కాటమరాజు, నాయకులు చింతల సాయిలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ హెల్త్ సబ్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమమును ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండు మల్కాపూర్ ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాస్ రావు పాల్గొని ఆయన చేతుల మీదుగా చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఏఎన్ఎం దేవిక, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి మున్సిపాలిటీ :** పోలియో రహిత సమాజమే లక్ష్యంగా తుంగతుర్తి



నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మల్లెల వందన సిహెచ్ఓ బిచ్యు నాయక్, సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, కౌన్సిలర్లు యెల్సోజు నరేష్, బత్తుల శ్రీనివాస్ నాయకులు, పేరాల వీరేశ్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారము మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటివరక నాలుగు హామీలు అమలు చేసిందని,ఐదో హామీకి శ్రీకారం చుట్టి అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో మెజార్టీ ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగయ్య, చెక్క వెంకటేష్, మచ్చ నరసింహ, మచ్చ ఇస్తారీ, చెక్క రాజు,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కాంగ్రెస్ గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలుగా మట్టపల్లి కలమ్మ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గానుగుబండ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా మట్టపల్లి కళమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలుగా మాతంగి ముత్తమ్మ ప్రధాన కార్యదర్శి బొల్లోజు జానకమ్మ బూత్ సభ్యులుగా (238) బొబ్బలి వెంకటమ్మ, బాలగాని శకుంతల (239) గుండాల ఉమ, పోలేపాక ఎల్లమ్మ లను ఎన్నుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు పిలుపుమేరకు ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్రు తుంగతుర్తి మండలం మహిళా అధ్యక్షురాలు పులి సత్తమ్మ గ్రామ శాఖ అధ్యక్షుడు బోర జలంధర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు మట్టపల్లి కలమ్మ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలికి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పంజల వెంకన్న సీనియర్ నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు నా కృతజ్ఞతలు అని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

### శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి

# బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 21 వ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 16న స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత ఆయన నివాసంలో అందజేసి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని వారు కోరారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.

# ఆత్మహత్యల నివారణ, మానసిక స్థైర్యం పెంపొందించే అవగాహన

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్‌లోని ప్రభుత్వషెడ్యూల్ కులాల బాలికల వసతి గృహము నందు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలసి ఆత్మహత్యల నివారణ మరియు మానసిక స్థైర్యం పెంపొందించే అవగాహన, కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీలు చిన్న వయసులోనే చదువులో ఒత్తిడిలకు, సమస్యలకు లోను కాకుండాతల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు తెలియపరచాలని, విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూఓ వసంత కుమారి, జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సరిత కౌన్సిలర్, కోఆర్డినేటర్ దశరథ, వసతి గృహ సంక్షేమ అధికారి సోనీ వసతి గృహ విద్యార్థినీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఏఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి.

# విజయవంతంగా పల్స్‌పోలియో



మునుగోడు, మేజర్‌న్యూస్ : పోలియో రహిత సమాజం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమనపల్లి సైదులు మాట్లాడుతూ పోలీయో రహిత సమాజమే లక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించి వారికి బంగారు జీవితాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి పోలియో రహిత సమాజం నిర్మించడం మనందరి బాధత్య అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఇందుకోసం గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు, పౌష్టికాహారాలను ప్రభుత్వాలు అందజేస్తే వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు నర్మద, మాధురి, ఏఎన్ఎం రాధా, అంగన్వాడి టీచర్లు మంజుల, సుజాత, ఆశా వర్కర్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో







పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి లు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని మిర్యాల పిహెచ్‌సి ఏరియా సెంటర్ ను డిప్యూటీ డిఎంహెచ్‌ఓ జి. చంద్రశేఖర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించి పోలియో బారి నుండి కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత, పి.హెచ్.ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, జ్యోతి, సరిత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, ప్రజలు పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండలంలోని వివిధ గ్రామాల్లోని తల్లితండ్రులు 5 సం,, లోపు



పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్ అన్నారు. పల్స్ పోలియో నిర్మూలన కోసం పిల్లలకు పల్స్ పోలియో రెండు చుక్కలు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్ రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీ వనం హర్షినిచంద్రశేఖర్, మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ అశ్వినీకుమార్, సూపర్వైజర్లు, హెచ్ఓ చంద్రకల, హెచ్.ఎస్.వాణి శ్రీ, ఎన్ఎంలు, మంజుల, సాధియ, రత్న, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో పై



విజయం సాధించాలని ఎంపీపీ కొందూరు. భవాని పవన్ కుమార్, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో, గొడుకొండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల వైద్యాధికారులు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరం అన్నారు. పుట్టిన రోజు నుండి 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు చేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలని అన్నారు. బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు అని జెడ్పిటిసి ప్రవీణ అన్నారు. పిల్లలకి వచ్చే పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సిఫార్సు చేసిందన్నారు. ఈ రెండు టీకాలు ప్రపంచంలోని చాలా ప్రాంతాలలోని పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాయని ఆమె అన్నారు. పోలియో టీకా, చిన్నారుల్లో వచ్చే పోలియో వ్యాధి నివారణకు ఉపయోగించే టీకా ఇది క్రియారహిత ఇంజెక్షన్ (ఐపివి)గా, నోటి టీకా (ఓపివి)గా రెండు రకాలుగా ఉపయోగించ బడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి కొండూరు భవాణి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్, సిమర్ల శ్రీను యాదవ్, డాక్టర్లు శ్రీదేవి, వంశీ, చారి, హాస్పిటల్స్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి క్లస్టర్‌తో పాటు మాల్ వెంకటేశ్వరనగర్ క్లస్టర్‌లో పల్స్ పోలియో విజయవంతమైనట్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్. వంశీ తెలిపారు. చింతపల్లి క్లస్టర్ పరిధిలో ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు 2293 గుర్తించగా, పల్స్ పోలియో చుక్కల కేంద్రాల ద్వారా2070 మంది పిల్లలకు, మొబైల్ టీం ద్వారా 67మంది పిల్లలకు, ట్రాన్సిట్ పాయింట్ ద్వారా 73 మంది పిల్లలకు, మొత్తం 2210 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్టు డాక్టర్. శ్రీదేవి తెలిపారు. 96 శాతం కవరేజ్ చేసినట్టు వారు తెలిపారు. ఇటుక బట్టి పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేసినట్లు వారు తెలిపారు. మాల్ వెంకటేశ్వర నగర్ క్లస్టర్ పరిధిలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలు 1676 మంది గుర్తించగా, ఈరోజు మాల్ బస్టాండ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పిల్లలకు 1741 మందికి పోలియో చుక్కలు వేసినట్లు మాల్ .వి.టి .నగర్ క్లస్టర్ అధికారి డాక్టర్ .వంశీ తెలిపారు.

**భువనగిరి :** మండల పరిదిలోని కునూర్ గ్రామములో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పల్‌పోలియో కార్యక్రమమును నిర్వహించినారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షులు పాశం మహేష్ పల్స్‌పోలియో కేంద్రంను సందర్శించి, జరుగుతున్న పల్స్‌పోలియో కార్యక్రమమును వీక్షించి మాటలాడుతు గ్రామములోని 0-5 సంవత్సరాలలోపు చిన్నారులందరు తప్ప కుండ పోలియో చుక్కలను వేసుకుని, పోలియో బారి నుండి కాపాడుకోవాలని కోరారు. అదేవిదంగా ఆదివారంతో పాటు సోమవారం, మంగళవారం కూడ సిబ్బంది పోలియో చుక్కలను వేస్తారని తెల్పారు. ఈ అవకాశంను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ఏఎన్ఎం ఉమా, అంగన్‌వాఢీ టీచర్ బాలమణి, ఆశ సిబ్బంది పాశం పద్మ, నుచ్చు రాజు, కిషోర్ పాల్గోన్నారు.



**తిరుమలగిరి సాగర్ :** మండలంలోని నాయకుని తండాలో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ప్రారంభించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, అదేవిధంగా తల్లిదండ్రులు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రతి డోసు ఎంత ముఖ్యమో పోలియో రాకుండా చేయడానికి చేస్తుంది సాయం అని అన్నారు. పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ విజయ భాయి, అంగన్వాడీ టీచర్ బాణావత్ విజయ, గ్రామ నాయకులు శ్రీను నాయక్, సపావత్ ముని, మహిళలు బిందు, సరిత, సామ్రాజ్యం, శారద, సిరి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** పల్స్‌పోలియో కార్యక్రమములో భాగంగా భువనగిరి మున్సిపాలిటి



పరిదిలోని 8వ వార్డులో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రంలో వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి చిన్నారులకు పోలియో చుక్కలను వేసినారు. ఈ సందర్భంగా మాటలాడుతు 0-5 సంవత్సరాలు ఉన్న ప్రతి చిన్నారి తప్పకుండ పోలియో చుక్కలను వేసుకుని పోలియో రాకుండ కాపాడుకోవాలని కోరారు. అదేవిదంగా ఆదివారంతో పాటు సోమవారం, మంగళవారం కూడ సిబ్బంది వార్డులోని ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేస్తారని, వేయించుకోని వారు ఈ రెండు రోజులలో వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో అంగన్‌వాఢీ టీచర్ సరోజ, అనిత, డాక్టర్ మధు, పండు, ఆశా సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**భువనగిరి :** పోలియో చుక్కలను వేద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని



23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్స్‌పోలియో కార్యక్రమమును 23వ వార్డులో ఆరోగ్యశాఖ వైద్య విధాన పరిషిత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేపిన కేంద్రంలో వార్డు కౌన్సిలర్ పాల్గోన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా మాటలాడుతు తల్లిదండ్రులు తమ భాధ్యతగా 0-5 సంవత్సరాలలో ఉన్న ప్రతి చిన్నారి పల్స్‌పోలియో కేంద్రంనకు తీసుకువచ్చి పల్స్‌పోలియో చుక్కలను వేయించుకోవాలని కోరారు. పోలియో నుండి చిన్నారులను కాపాడుకోవాలని కోరారు. భువనగిరి మున్సిపాలిటిలో 23వ వార్డు నుండి పోలియోను తరిమేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బర్రె ఇందిరా, సోని, దర్గాయి లక్ష్మమ్మ, మౌనిక, భరత్, ఫయాజ్, గోపిరాజు, మంజుల పాల్గోన్నారు.

**కోదాడలో...** కోదాడ పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది. కోదాడ మునిసిఫళ్ కార్యాలయంలో మునిసిపల్ ఛైర్మన్ సామినేని ప్రమీలా రమేష్, ఆర్డి సూర్యనారాయ, కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ దశరధ పల్స్ పోలియో కేంద్రాలను ప్రారంభించారు. కోదాడ మండలం గుడిబండలో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. పోలియో నిర్మలన సమాజంలో అందరి భాధ్యత అన్నారు. ఈకార్యక్రమం లో కోదాడ పిఏసిఎస్ ఛైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి, జడ్పీటీసీ కృష్ణకుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వర ప్రసాద్ రెడ్డి, డాక్టర్ సుధీర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తహిసిల్దార్ శంషుద్దీన్ ముఖ్యమంత్రి కార్యాలయానికి బదిలీపై వెళ్లిన సందర్భంగా శనివారం కార్యాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. డీటి.అర్షద్, ఆర్‌ఐ యాదయ్య, సిబ్బంది ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః తిప్పర్తి మండలం మర్రిగూడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలా ఉపయోగపడతాయని వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి ప్రతి ఒక్కరికి అందుబాటులో వైద్యాన్ని అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డాక్టర్ ఎజాజ్ ఇక్తియార్, వైద్యాధికారి డా. ఫిర్దౌస్ ఫర్ఖండ, శేషా దేవి, అలివేలు మంగ సూపర్‌వైజర్, రాములు హెల్త్ అసిస్టెంట్, ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్,మేజర్‌న్యూస్ః అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కనగల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని గృహజ్యోతీ పథకం కింద మంజూరైన విద్యుత్ జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు కేసీఆర్ పాలనలో తెలంగాణను అప్పుల పాలు చేసారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో పక్కరోడ్లు ఎర్పాటు చేస్తామన్నారు.ఎఎమ్మార్పీ కాలువలను పూర్తిగా మరమ్మత్తులు చేస్తామన్నారు. ఎస్‌ఎల్‌బీసీ సోరంగానికి మరిన్ని నిధులు కేటాయించి పూర్తి చేస్తామని హామినిచ్చారు. ధర్వేశిపురం బ్రిడ్జి పనులు త్వరలోనే ముగిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్,సీనియర్ నాయకులు మందడి రాంచంద్రారెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి,నాయకులు మురళిగౌడ్, గోలి జగాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, లింగయ్య, వెంకన్న, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి,భారత వెంకటేశం, కోయగూర అంజరెడ్డి,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గోన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయం

## నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## 3 రోజుల పాటు కొనసాగింపు

## భక్తులకు అన్ని విధాల వసతుల ఏర్పాటు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.నేటి నుండి 3 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని పచ్చటి తోరణాలు,రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయామానంగా ఆలంకరించారు.గిరిజనుల ఆరాధ్య దైవం అయిన శ్రీ లింగబసవేశ్వర స్వామి జాతరకు రాష్ట్రంలోని నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.దశాబ్దాల చరిత్ర గల ఆలయం బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు కాబటి ఉత్సవ కమిటి చైర్మన్ సందిగారి బస్వయ్య ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లతో పాటు,భక్తులకు అన్ని విధాలుగా వసతులు కల్పించామని తెలిపారు.

# అవినీతి అక్రమాల పై యువత పోరాటం చేయాలి

## ఏఐవైఎఫ్ జిల్లా మాజీ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్

## ఏఐవైఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




చివ్వెంల మేజర్ న్యూస్ ః అవినీతి అక్రమాలపై యువత పోరాటం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఆదివారం ఏఐవైఎఫ్ అఖిల భారత యువజన సమైఖ్య 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. యువత స్వయంకృషితో ఎదిగి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, దేశంలో పెరుగుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక వాదాన్ని కాపాడి రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో గంజాయి మహమ్మారిలా విస్తరిస్తుందని దానికి వ్యతిరేకంగా యువకుల్లో చైతన్యం తీసుకురావాలని, భారత సంస్కృతి సాంప్రదాయానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటియుసీ జిల్లా నాయకులు నీలా శ్రీనివాస్, అఖిల భారత యువజన సమైక్య పట్టణ అధ్యక్షుడు బూర సైదులు, కార్యదర్శి ఎడవెల్లి శ్రీకాంత్, కోశాధికారి తాళ్ల సైదులు, సురేష్, కామేష్, హరి, శ్రీకాంత్, నాగరాజు, శేఖర్, వాడపల్లి గోపి, తాళ్ల రవి, కూకుంట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంజాల రామాంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః ప్రజా నేత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక బీబీనగర్ ఎంపీటీసీ పంజాల రామాంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొని పంజాల రామాంజనే యులు గౌడ్ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, సందిగారి బస్వయ్య,పిట్టల శ్రీనివాస్,పంజాల శ్రీనివాస్ గౌడ్,టంటం లక్ష్మయ్య, పంజాల వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు సామల వేణు,బెండె ప్రవీణ్,టంటం రఘు, సదానంద్,ఉప్పల శ్రీకాంత్,సాయి కిరణ్,పంజాల ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు.

# సంధ్యా డెంటల్ క్లీనిక్ ఆద్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

## – సురపంగ చందు



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మండల పరిదిలోని చందుపట్ల గ్రామములో ఆదివారం ఆర్సీపీ యూత్ మరియు సంధ్యా డెంటల్ క్లీనిక్ వారి ఆద్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరంను నిర్వహించినట్టు సురపంగ చందు తెల్పారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన శిబిరంనకు గ్రామము ను ండి ప్రజలు పాల్గోన్నారు.డాక్టర్ సుధీర్‌రెడ్డి దంత సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.దంత సమస్యలతో భాదపడుతున్న వారిని గుర్తించి ,వారికి పలు విషయాలను తెల్పి,ఉచితంగా వారికి మందులు, బ్రెస్సలు,టూత్ పెస్టులు అందజేసారు.ఈ కార్యక్రమములో కర్తల శ్రీనివాస్, ఎడమ పెంటయ్య,జంగాచారి,శ్రీనివాస్ చారి,భువనగిరి ఉపేందర్, కొండొజు సాయి,చింతల శ్రీశైలం, ఉగ్గి దుర్గాప్రసాద్,సిరికొండ తేజ,దొమ్మాటి ఉదయ్,నవీన్,దినేష్,రోహిత్,అజయ్, అనిల్, ఉదయ్, వినయ్ పాల్గోన్నారు.

# సమ్మక్క సారలమ్మ హుండీ లెక్కింపులో పాల్గొన్న దేవాదాయ శాఖ సిబ్బంది



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ ః సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపులో పాల్గొన్న నల్లగొండ దేవాదాయ శాఖ సిబ్బం ది రాము, మల్లేష్, నాగ రాజు, శ్రీనివాసు, తది తరులు పాల్గొన్నారు.